

బచ్చన్నపేట భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీతో సంఘం సభ్యులు

## భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడిగా మధు

బచ్చన్నపేట, డిసెంబర్ 12 : మండల కేంద్రం లోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా చెప్యాల మధురెడ్డి, ఉపాధ్య క్షుడిగా కుక్కుడాల పుల్లయ్య, ప్రధాన కార్యద ర్శిగా రాగీరు మురళి, సహాయ కార్యదర్శిగా గంధ మల్ల నరేశ్, కోశాధికారిగా కుక్కుడాల పాండు రంగం, ఆర్గనైజర్‌గా టేకులపల్లి సంపత్, సలహా దారులుగా ఆల్వాల ఎల్లయ్య, ఆల్వాల రాజు, ఎద్దు ప్రభాకర్, రాగీరు సిద్ధులు, కర్రె లక్ష్మీనారా యణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు నాగయ్య, టౌన్ మాజీ అధ్యక్షులు రాగిశెట్టి అబ్బసాయిలు, ఇరుగు మహేందర్, జంజాల ఉపేందర్, గుడ్ల మనోహర్, ఉప్పలయ్య, బాలరాజు, శ్రీనివాస్, రాగీరు సత్యనారాయణ, మోహన్, సిద్ధులు, అనిల్, జయరాజ్, నాగరాజు, కిషన్, రవికు మార్, పాండు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో బస్‌స్టాప్ నిర్మాణం

- పెంబర్తిలో బస్‌స్టాప్ నిర్మాణానికి రూ.లక్ష కేటాయింపు
- ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, డిసెంబర్ 12 : ఉమ్మడి వరంగల్ జిల్లాకు ముఖద్వారమైన పెంబర్తి గ్రామం జాతీయ రహదారిపై ఉంది. గ్రామంలో ప్రయాణికులు వేచి ఉండటానికి బస్ స్టాప్ లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా బస్‌స్టాప్ ఏర్పా టుపై పట్టించుకోలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గ్రామస్తులు, పార్టీ శ్రేణులు నేషనల్ హైవేపై బస్ స్టాప్ నిర్మించాలని, గ్రామా నికి యూటర్న్ ఏర్పాటు చేయాలని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించా లని ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారంలో రోజుల్లో బస్ స్టాప్ నిర్మాణానికి చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నెరవేర్చారు. రూ.లక్ష తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి బస్ స్టాప్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు పెం బర్తి సర్పంచ్ అం బాల ఆంజనేయు లుగౌడ్ తెలిపారు. దాదాపు 90శాతం పనులు పూర్తి కావ చ్చాయని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మరికొంత డబ్బు లు కేటాయిస్తే బస్‌స్టాప్‌లో ప్రయాణికులకు ఇ బ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు మెరు గుపరుస్తామని ఆంజనేయులుగౌడ్ తెలిపారు. అ లాగే గ్రామంలో యూటర్న్ కూడా చాలా ఇబ్బం దిగా ఉందని, సమస్యను పరిష్కరించాలని ఎమ్మె ల్యే పల్లా దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.



పెంబర్తిలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి సొంత డబ్బులతో నిర్మించిన బస్‌స్టాప్




పూజల్లో పాల్గొన్న భక్తులు

## ఘనంగా సహస్ర లింగార్చన పూజలు

పాలకుర్తి, డిసెంబర్ 12 : మండల కేంద్రంలోని పురాతన దేవాలయ మైన సోమనాథస్వామి ఆలయంలో సహస్ర లింగార్చన పూజలు కనుల పండువగా నిర్వహించారు. కార్తీక మాసశివరాత్రి పర్వదినం పురస్కరిం చుకొని సోమవారం రాత్రి సోమనాథ ఆలయంలో ప్రధాన అర్చకులు చిక్మట్ పర్వతయ్య, చిక్మట్ భరత్‌భూషణ్ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

### మంత్రి సురేఖను కలిసిన నాయకులు

కరీమాబాద్, డిసెంబర్ 12: రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంగళవారం ఉర్సు ప్రాంతానికి చెందిన మాజీ కార్పొరేటర్ బత్తిని వసుంధర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో బత్తిని అఖిల్, నాయకులు పాల్గొన్నారు.



సురేఖకు శుభాకాంక్షలు తెలుపుతున్న వసుంధర

# ఎంపీ ధీరజ్ సాహుపై చర్యలు తీసుకోవాలి

- రాహుల్‌గాంధీకి అత్యంత సన్నిహితుడు
- ఆయన ఇంట్లో రూ. 350 కోట్ల డబ్బు లభ్యం
- డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి
- మండలకేంద్రాల్లో బీజేపీ నేతల నిరసన



ఆత్మకూరులో మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

సంగెం, డిసెంబర్ 12: కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరా ఫ్‌గా మారిందని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంట్లో అక్రమంగా దాచిన రూ. 350 కోట్ల డబ్బును సోదాల్లో అధికారులు పట్టుకున్నారని తెలిపారు. ఇందుకు నిరసనగా మంగళ వారం మండల కేంద్రంలో బీజేపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ధీరజ్ సాహు అత్యంత సన్నిహితుడని, ఆయన డబ్బుతోనే దేశంలో భారత్ జోడో యాత్ర కొనసాగిందని ఆరోపించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేసేందుకు ధీరజ్ సాహు అక్ర మంగా దాచిపెట్టాడని విమర్శించారు. అధికారుల తనిఖీల్లో రూ. 350 కోట్లు బయట పడ్డాయన్నారు. ఇప్పటి వరకు ధీరజ్ సాహుపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. అవినీతి ఎంపీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలకేంద్రాల్లో బీజేపీ నిరసన ర్యాలీలు చేపట్టిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుట్టి కుమార స్వామి, మొలుగూరి శ్రీనివాస్, చేరాలు పాల్గొన్నారు.

### బీజేపీ నాయకుల ధర్నా, రాస్తారోకో

ఆత్మకూరు: జార్ఖడ్ రాష్ట్ర కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహో ఇంట్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఇన్‌కమ్ ట్యాక్స్ దాడులు చేయగా, 350 కోట్ల నగదు నిల్వలు బయటపడిన సందర్భంగా బీజేపీ మండల కమిటీ ఆధ్వ ర్యంలో మండలకేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహిం చారు. మండలకేంద్రంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజ య్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

### 'దేశ సంపదను కొల్లగొడుతున్న కాంగ్రెస్'

పరకాల: దేశ సంపదను కాంగ్రెస్ నాయకులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కొల్లగొడుతూ అక్రమంగా దోచుకుంటు న్నారని బీజేపీ నాయకుడు డాక్టర్ కాళీప్రసాద్‌రావు అన్నారు. ఎంపీ ధీరజ్ సాహు అక్రమ ఆస్తులకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడి ఇంట్లో రూ. 350 కోట్ల నగదు నిల్వలు బయటపడడం వారి అవినీతికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, నిరంజన్, కుక్కల విజయ్, నాగెల్లి రంజిత్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పాలకుర్తి తిరు పతి, భాస్కరాచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

### సౌదీ అరేబియా స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

ఖిలావరంగల్, డిసెంబర్ 12: సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ విశ్వ విద్యాలయం 2024 విద్యా సంవత్సరానికి వివిధ విభాగాల్లో మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ, ప్రోగ్రాంలు కొనసాగించడానికి విదేశీ విద్యార్థులకు పూర్తి నిధులతో స్కాలర్‌షిప్‌ను అందజేయనుందని మైనార్టీ సంక్షేమ అధికారి డీ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మైనార్టీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 'రైతు సంఘాల నాయకులపై కేసులు ఎత్తివేయాలి'

ఖిలావరంగల్, డిసెంబర్ 12: కేంద్రం రైతు సంఘాలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయా లని కోరుతూ రాష్ట్రపతికి లేఖను వరంగల్ కలెక్ట రేట్ ఏవో ద్వారా పంపించారు. కరోనా సమ యంలో రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిన కేంద్రం రైతు సంఘాల నాయకులపై ప్రయాణ నిషేధ ఆజ్ఞలు విధించి నిర్బంధిస్తున్నదని లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం జిల్లా నాయకులు వీరగోని శంక రయ్య, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, వల్లందాస్ కుమార్, మైదం పాణి, ఎన్నంనేని వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# పాపం భద్రు

తన స్థాయికి మించి ఎవరైనా కష్ట పడుతుంటే అయ్యో 'ఈ కష్టం పగో డికి కూడా రావొద్దని' అని జాలి చూపుతాం. అతడికి అంతోఇంతో సా యం చేయాలనుకుంటం. నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామ పరిధిలోని గ్యామతండాకు చెందిన 23ఏళ్ల అజ్మీరా భద్రు కూడా చదువు కోసం పడరాని పాట్లు పడుతున్నాడు. నాన్న లేడు.. అమ్మ ఉన్నా మానసిక దివ్యాంగురాలు.. ఇళ్లు లేదు.. వాకిలి లేదు. అయినా మొండి ధైర్యంతో చదువుకుంటున్న ఆ యువకుడికి జాయింట్ సెల్ ట్యూమర్ వ్యా ధి సోకింది. కీళ్ల మధ్య కంతులు ఏర్పడంతో లేచి నిలబడలేడు నడవలేని దుస్థితి. చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆరోగ్యం సహకరించక నరకం చూ స్తున్నాడు. దాతలు ఆదుకోవాలని కన్నీటి పర్యంతమవుతున్నాడు.

- జాయింట్ సెల్ ట్యూమర్ వ్యాధితో నరకం
- కీళ్ల మధ్యలో కంతులతో నడవలేని దుస్థితి
- చిన్నతనంలో నాన్న వదిలేశాడు.. అమ్మ మానసిక దివ్యాంగురాలు
- అమ్మమ్మ ఇంటి వద్దే విద్యాభ్యాసం
- చదువుపై మక్కువ ఉన్నా సహకరించని ఆరోగ్యం
- లక్షలు ఖర్చుచేసినా నయం కాని రోగం
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

నర్సింహులపేట, డిసెంబర్ 12 : నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామ పరిధిలోని గ్యామతండాకు చెందిన అజ్మీ రా సుగుణకు భద్రు ఒక్కడే సంతానం. సుగుణ మానసిక ది వ్యాంగురాలు. భద్రు చిన్నతనంలో తండ్రి వదిలేయడంతో తల్లి తో కలిసి అదే తండాలో అమ్మమ్మ ఇంటి వద్ద పెరిగాడు. కడుపే దరికంలో ఉన్నా చదువుపై మక్కువతో ఇంటర్ పూర్తి చేశాడు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు గ్యామ తండాలో, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు దంతాలపల్లి ఎస్టీ హాస్టల్‌లో పూర్తి చేశాడు. తర్వాత 2017-18లో జీఎంఆర్ ఆదిలాబాద్‌లో పాలి టెక్నికల్ చదువుతున్న సమయంలో జాయింట్ సెల్ ట్యూమర్ వ్యాధి సోకింది. కీళ్ల మధ్య కంతులు ఏర్పడి నడవలేని పరిస్థితి వచ్చింది. చుట్టు పక్కల వాళ్లు తలా కొంత పోగు చేసి ఆపరేషన్ చేయించినా ఫలితం లేకపోయింది. చదువుపై మక్కువతో మొండిధైర్యంతో తొర్రూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదు వుతున్నాడు. ప్రస్తుతం అతడి పరిస్థితి దారుణంగా మారింది. ప్రతి రోజూ కళాశాలకు వెళ్లేందుకు డబ్బులు లేక, తండాలో నిలువ నీడలేక స్థానిక పాఠశాల, తండాల్లోని పలువురి ఇండ్లలో తలవాల్చుకుంటున్నాడు. ఇంత ఇబ్బంది ఉన్నా అధైర్యపడ కుండా ఇంటర్ చదువున్న సమయంలో పెద్దముప్పారం గ్రామం లోని అమ్మఒడి వృద్ధ ఆశ్రమంలో సోషల్ వర్కర్‌గా పనిచేశాడు. కానీ, రోజురోజుకూ వ్యాధి ముదిరి లేచి నిలబడలేని, నడవలేని పరిస్థితితో నరకం చూస్తున్నాడు. నడిచేందుకు ఇతర వ్యక్తుల సాయం అవసరమవుతున్నదని కన్నీటి పర్యంతమవుతున్నాడు. భద్రుకు మెరుగైనవైద్యంతోపాటు చదువుకునేందుకు, ఇల్లు కట్టు కునేందకు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాడు. సహాయం చేయదలుచుకున్న దాతలు ఫోన్ నంబర్ 9959408173 ద్వారా సహకరించాలని వేడుకుంటున్నాడు.



గ్యామతండాలో ఓఇంటి వద్ద చదువుకుంటున్న భద్రు